www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -274 శుక్రవారం09 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల

ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు ప్రక్రియ



**న్యూఢిల్లీజనవరి: 8 ప్రజావినికిడి,**

దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ ప్రక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగామిగతా 2లో...



# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

**పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ**

**అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు**

**ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు**

**పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం**


**కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు**



హైదరాబాద్,**జనవరి: 8 ప్రజావినికిడి,**

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారుమిగతా 2లో...

## ఎపి ప్రయోజనాలు బాబు తాకట్టు



- రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు
- సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
- తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
- రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
- ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
- మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

అమరావతి,**జనవరి: 8 ప్రజావినికిడి,**

రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. మిగతా 2లో...

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

బిల్లును సిద్ధం చేసిన అమెరికా




వాషింగ్టన్,**జనవరి: 8 ప్రజావినికిడి,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహంమిగతా 2లో...

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

**సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**బాధ్యులైన అధికారుపై శాఖాపరమైన చర్యలు**

**ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం**



అమరావతి,**జనవరి: 8 ప్రజావినికిడి,**

పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది.మిగతా 2లో...

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

**రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి**

**టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు**

**అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం**



హైదరాబాద్,**జనవరి: 8 ప్రజావినికిడి,**

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు.మిగతా 2లో...

## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

**సమ్మెకు యజమానుల పిలుపు**

**ఈ నెల 12 నుంచి బస్సులు నిలిపివేయాలని నిర్ణయం**

**అద్దె పెంచాలంటూ యజమానుల సంఘాల డిమాండ్**




ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె వాతావరణం నెలకొంది. అద్దె బస్సుల యజమానులు సమ్మె సైరన్ మోగించారు. తమకు చెల్లించే అద్దెను పెంచాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సులను నిలిపివేయనున్నట్లు హెచ్చరించారు.
మిగతా 2లో...

## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

**చీరసారెతో దంపతుల సత్కారం**

**యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్**

**మేడారం ఆహ్వాన పత్రికి అందచేసిన మంత్రులు**



## మంత్రుల తీరుపై మరోమారు అసహనం

**జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ**

**లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ**

**పర్యాటక రంగం గేమ్ చేంజర్ కానుంది**

**కేబినేట్ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

**మంత్రుల తీరుపై మరోమారు అసహనం**



అమరావతి,**జనవరి: 8 ప్రజావినికిడి,**

జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సిఎం చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది.మిగతా 2లో...

## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

**వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్**

**పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారన్న బండి సంజయ్**



హైదరాబాద్,**జనవరి: 8 ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

(మొదటి పేజి తరువాయి)

నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకారించారని ప్రశ్నించారు.కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

(మొదటి పేజి తరువాయి)

అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి తరువాయి)

అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన పక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ పక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన పక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ పక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన పక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

(మొదటి పేజి తరువాయి)

ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు గురువారం ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.స్త్రీశక్తి పథకం అమలు తర్వాత బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగిందని, దీనివల్ల తమపై అదనపు భారం పడుతోందని యజమానులు చెబుతున్నారు. మరోవైపు పెరిగిన ఇంధన, నిర్వహణ ఖర్చులతో నష్టాలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో అద్దె పెంచడం తప్పనిసరి అని వారు వాదిస్తున్నారు.ఈ విషయంపై ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. యాజమాన్యం నెలకు అదనంగా రూ. 5,200 ఇచ్చేందుకు ముందుకొచ్చినా, ఈ పెంపు చాలా స్వల్పమని యజమానుల సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. తమతో చర్చించి అద్దెను మరింత పెంచాలని కోరుతూ సమ్మెకు దిగుతున్నట్లు స్పష్టం చేశాయి.

## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం



గజ్వేల్,**జనవరి: 8 ప్రజావినికిడి,**
ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# ఎపి ప్రయోజనాలు బాబు తాకట్టు

(మొదటి పేజి తరువాయి)

గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి.777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణెళి ఆపరేట్ చేస్తోంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి ఉందని జగన్ ఎద్దేవా చేశారు. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, చార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటి అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరపున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని జగన్ తెలిపారు.

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

**అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు**

అమరావతి,జనవరి8(ఆర్ఎన్ఎ):రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటింది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

(మొదటి పేజి తరువాయి)

. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు.

ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్శాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రుల తీరుపై మరోమారు అసహనం

(మొదటి పేజి తరువాయి)

క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశాక,రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలని చంద్రబాబు అన్నారు. 'సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సీఎం వివరించారు. కేబినెట్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరు, పార్టీ వ్యవహారాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ తానే రావాల్సి వస్తోందని, అయినా ప్రజల నుంచి వచ్చే వినతులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు నేనే పార్టీ ఆఫీస్‌కు రావాల్సి వస్తోంది. అయినా వినతులు మాత్రం తగ్గడం లేదన్న సీఎం చంద్రబాబు.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత చొరవ చూపాలని సూచించారు. పార్టీ కోసం ఐదేళ్ల పాటు కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను అందించమని పలుమార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్నిసార్లు అడిగినా.. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డ వారి పేర్లు ఇవ్వడం లేదు. ఈ నిర్లక్ష్యం సరైన పద్ధతి కాదు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటు స్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని పేర్కొన్న చంద్రబాబు.. పార్లమెంటు స్థాయిలో కమిటీలు కూడా నేనే పూర్తి చేశాను. దీన్ని బట్టి ఆయా జిల్లాల మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ వ్యవహారాలు, కమిటీల ఏర్పాట్లలోనూ తానే ముందుండి పూర్తి చేయాల్సి రావడం చూస్తుంటే.. జిల్లా అధ్యక్షులు, జిల్లా మంత్రుల పనితీరు ఎలా ఉందో ప్రజలు, పార్టీ శ్రేణులు అంచనా వేసుకోవచ్చు అన్నారు సీఎం చంద్రబాబు.. మంత్రులు పార్టీ, ప్రజా సమస్యలపై సమానంగా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ శ్రేణుల వినతులు, కార్యకర్తల గుర్తింపు, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేయాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.

# ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి

## రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**ప్రజావినికిడి, (శంషాబాద్)** :మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్, తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ నుండి బృందావన్ కాలనీ వెళ్ళే రహదారి పరిసర బస్తీ లలో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ డివిజన్ మైలర్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎంఎస్ ఎస్.బి. అధికారులతో కలిసి కాలనీ లో విస్తృతంగా పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని పనులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు తెలియజేయడం జరిగింది.అదే విధంగా జలమండలి అధికారులకు సమస్య పెద్దదగా కాకముందే డ్రైనేజ్ వ్యవస్థ సరి చేయాలని త్రాగు నీటిలో మురుగు నీరు కలుషితం అవుతుందని స్థానికులు తనకి తెలియజేయడంతో సంబంధిత అధికారులతో





పరిశీలించడం జరిగింది అన్నారు. ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అందుబాటులో ఉండాలని అదే విధంగా త్వరగా పనులను ప్రారంభించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత ఎక్కడ కూడా లోపాలు లేకుండా త్వరితగతిన పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతు గౌడ్,రమేష్ రెడ్డి,రావుల భాస్కర్, గోపాల్ నాయక్, మధుసూదన్ రెడ్డి, కుర్మయ్య,చెన్నమ్మ, సి. హెచ్.రమేష్, లింగప్ప,శ్రీశైలం సమేత,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్ బి సూపర్వైజర్ లోక్ నాథ్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపేట బస్టాండ్ కు పూర్వ వైభవం



**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి 9** వాజేడు మండలంలోని అయ్యవారిపేట గ్రామపంచాయతీలు పాత బస్టాండు నుంచి బస్సుల రాకపోకలు పునఃప్రారంభమైన నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా,అయ్యవారిపేట సర్పంచ్ ఉప సర్పంచ్ అధ్వరంలో బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. బస్టాండ్ ఆవరణలో బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.అలాగే భూమిని చదును చేశారు.ఈ పనులను పంచాయతీ పరిధిలో గల క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అయ్యవారిపేట సర్పంచ్ మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా చూడాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయించారు. అదేవిధంగా,రోడ్డు వెంబడి పేరుకుపోయిన మట్టిని తొలగించి ఎప్పటికప్పుడు రహదారులను శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. బస్టాండ్ పునరుద్ధరణ జరిగినందున పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం బెనిని,ఉప సర్పంచ్ కాలేశ్వరం సర్వేశ్వరరావు,పార్టీ కార్యకర్తలు శానిటేషన్ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్ అన్న

## రోడ్డుపై కంకర పడి ట్రాఫిక్ జామ్ కావడంతో ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసు





**ప్రజావినికిడి, (శంషాబాద్):** సమస్యలు వస్తే తాము సేవకులుగా మారిపోతున్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విధి నిర్వహణలో తాము పోలీస్ అన్న విషయం మరిచి పారిశుద్ధ్య కార్మికులు గా మారిపోయారు.ఈ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గండిపేట ప్రాంతంలో చోటు చేసుకుంది. గండిపేట మండల పరిధిలోని అప్ప జంక్షన్ లో గురువారం తెల్లవారుజామున టిప్పర్ లో నుంచి భారీగా కంకర కింద పడిపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ హోంగార్డులు భాస్కర్, శ్రీనివాస్ లు గమనించారు.వెంటనే రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. ఎంతసేపటికిని మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకోక పోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇక లాభం లేదని గ్రహించిన ట్రాఫిక్ సిబ్బంది భాస్కర్ శ్రీనివాసులు రోడ్డుపై పడిపోయిన కంకర ను అక్కడ నుంచి ఎత్తివేశారు.దీనితో వాహనాలు క్లియర్ అయ్యాయి.ట్రాఫిక్ స్థంభించడంతో చొరవ తీసుకొని రోడ్డుపై కంకర ను ఎత్తివేసిన హోంగార్డులు భాస్కర్ శ్రీనివాసులను నార్సింగి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు అభినందించారు.

# శంషాబాద్ లో ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద కార్మికుల ఆకలి తీర్చాలి

**శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు వినతి పత్రం అందజేసిన**

**భారత కమ్యూనిస్టు పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి**

**శంషాబాద్ మండల ఏఐటియుసి అధ్యక్షులు అన్నెపు ప్రభు**



**ప్రజావినికిడి, (శంషాబాద్):**శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కార్మికుల అడ్డా దగ్గర ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద కార్మికుల ఆకలి తీర్చాలని సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, శంషాబాద్ మండల ఏఐటియుసి అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ అన్నారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు కి ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శంషాబాద్ పట్టణ కేంద్రంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వలసలు వచ్చి కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి అడ్డాల మీద కూలీ పనులు చేస్తున్నారు.అడ్డాల మీద పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒక పూట తిని తినక చాలీ చాలని కడుపు నింపుకొని జీవిస్తున్నారు. శంషాబాద్ పట్టణ కేంద్రంలో లేబర్ అడ్డాల దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తే కార్మికులకు కూలీ పనులు దొరకనిచో కార్మికులు ఇందిరమ్మ క్యాంటీన్ లో ఉదయం టిఫిన్,మధ్యాహ్నం ఐదు రూపాయల భోజనం చేస్తారు. ఉపవాసం ఉండకుండా కార్మికులు తింటారని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జటావత్ నరేష్ నాయక్,మహిళా సంఘం నాయకురాలు అనిత,తదితరులు పాల్గొన్నారు.

# వోక్సెన్ యూనివర్సిటీలో 'వోక్సెన్ టైమ్స్' వెబ్‌సైట్ ప్రారంభానికి కేటీఆర్‌ను కలిసిన గుండు మోక్షిత





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**వోక్సెన్ యూనివర్సిటీలో ప్రారంభించనున్న అధికారిక 'వోక్సెన్ టైమ్స్'వెబ్‌సైట్ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి తెలంగాణ మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ని గుండు మోక్షిత మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెబ్‌సైట్ ప్రారంభోత్సవానికి ఆయన సమ్మతి, అందుబాటుపై చర్చించడంతో పాటు, ప్రారంభ కార్యక్రమం యొక్క పూర్తి రూపురేఖలను వివరించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా యువత నాయకత్వం, ఆవిష్కరణలు, డిజిటల్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై విద్యార్థులతో నిర్మాణాత్మక పరస్పర చర్య (ఇంటరాక్షన్) నిర్వహించే ప్రతిపాదనను మోక్షిత వివరించారు.డిజిటల్ యుగంలో యువత పాత్ర, సమకాలీన పరిపాలన విధానాలు, ప్రజాసేవలో సాంకేతికత ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా కేటీ రామారావు ఈ కార్యక్రమానికి సానుకూలంగా స్పందిస్తూ,యువతతో మమేకమయ్యే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. వోక్సెన్ యూనివర్సిటీలో 'వోక్సెన్ టైమ్స్' వెబ్‌సైట్ ప్రారంభం అభినందనీయమని పేర్కొంటూ,పూర్తి వివరాలను పరిశీలించిన అనంతరం తగిన తేదీ ఖరారు చేస్తామని తెలిపారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు నాచారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండు రమేష్ గౌడ్ కూడా పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ,విద్యా సంస్థల్లో ఇటువంటి వినూత్న కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.విద్య,మీడియా, సాంకేతికత, ప్రజాసేవలను సమన్వయం చేస్తూ 'వోక్సెన్ టైమ్స్' వెబ్‌సైట్‌ను ఒక ప్రభావవంతమైన డిజిటల్ వేదికగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం వోక్సెన్ యూనివర్సిటీ విద్యార్థులకు విశేష ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశంలో తిరిగి ఇవ్వని భీమా డబ్బులు



**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** దేశంలో తిరిగి ఇవ్వని భీమా డబ్బులు కోట్ల రూపాయలు ఉన్నాయని యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ తెలిపింది. 9500 కోట్ల డబ్బును తిరిగి ఇవ్వాలని ఫౌండేషన్ ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫౌండేషన్ కన్వీనర్ దిలీప్ కుమార్,సెక్రటరీ డా.సందీప్ రెడ్డి, తెలంగాణ ప్రతినిధి సంతోష్ లు మాట్లాడుతూ,ఈ డబ్బులో వితంతువులు,పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని తెలిపారు.ఐఆర్డీఏ ప్రకారం 57 ఇన్సూరెన్సు కంపెనీలలో 9578 కోట్లు పెండింగులో ఉన్నాయని, ఇందులోని రూ.7065 కోట్లు ఎల్ఐసీలోనే పేరుకపోయన్నారు. ఎంతో కష్టపడి జమ చేసుకొని బీమా సంస్థలకు చెల్లిస్తే అవి సకాలంలో క్లెయిమ్ కాక మానసికంగా కుంగి అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బకాయి పడ్డ బీమా డబ్బులు పేద, రైతు లబ్దిదారులకు చెల్లించేంత వరకు ఉద్యమం ఆగదని కేంద్రాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాజిరెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్, అడ్వకేట్ స్రవంతి, విజయ్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.ద

# ఏఐఎంఐఎం ఇన్ క్విలాబ్ ఈ మిల్లత్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డీ.ఖాజా



**ప్రజావినికిడి, (ఖైరతాబాద్):** బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజకీయాల్లోకి రాణించేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుందని ఆలిండియా మజ్లీస్ ఈ ఇన్ క్విలాబ్ ఈ మిల్లత్ జాతీయ అధ్యక్షుడు కవి అబ్బాసీ,జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సమీవుల్లా ఆజాద్ అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ఆర్సీపీ పార్టీకి చెందిన మహమ్మద్ ఖాజాను ఆలిండియా మజ్లిస్ ఈ ఇన్ క్వీలాబ్ ఈ మిల్లత్ పార్టీలోకి కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ నుంచి అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రఫత్ జహాన్,ప్రతినిధులు మహమ్మద్ బర్కత్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ ఖాసీం, జాబేర్,ఆదామ్,షేక్ ఇబ్రహీం,సయ్యద్ అల్తా ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు..














**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ ఇంచార్జ్ ఆర్టీఓ అమర్నాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నాగోల్ నందు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యం తో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ కు వచ్చిన హెవీ మోటార్ డ్రైవర్స్ కు సిపిఆర్ అదేవిధంగా (బిఎల్ ఎస్)బేసిక్ లైఫ్ సపోర్ట్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జెటిసి రమేష్ ఆర్టీఏ మెంబెర్ సురేష్ లాల్ మరియు కామినేని హాస్పిటల్స్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు సత్యనార్యణ తో పాటు డాక్టర్ సాయి కిరీటి మరియు వారి సిబ్బంది అలాగే నాగోల్ ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొనటం జరిగింది.ఈ సందర్భంగా జేటీసీ మాట్లాడుతూ,రోడ్ పైన ఆక్సిడెంట్ అయిన వారికి వైద్య సహాయం అందించడం చాలా ముఖ్యం రోడ్ ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి మన అందరం ముందు ఉండాలి సీపీఆర్ చెయ్యటంలో అందరం అవగాహన కలిగి ఉండాలి లేదా సీపీఆర్ చేసే సమయంలో సహాయం చేసేవిధంగా ఉండాలి అని చెప్పటం జరిగింది.ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు కామినేని హాస్పిటల్ వారికి ఆర్టిఐ ఆఫీసర్స్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

# తీన్మార్ మల్లన్నకు "ఆదర్శ కిరణం" క్యాలెండర్ పత్రిక అందజేసిన వంగాల



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :**బీసీ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్నకు "ఆదర్శ కిరణం" నూతన సంవ్సర క్యాలెండర్ పత్రికను వారి పార్టీ కార్యాలయంలో ఆ పత్రిక ఏడటర్ వంగాల బాలరాజ్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించి అందజేశారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ,బీసీల మాసపత్రిక అయిన "ఆదర్శ కిరణం" మరింత ఉత్సాహంతో బీసీల వార్తలను ప్రచురించి బీసీల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ అంతట ఈ పత్రిక బీసీలకు చేరవేయాలని ఏడిటర్ వంగల బాల్రాజ్ గౌడ్ ను మల్లన్న కోరారు. మల్లన్న ను కలిసిన వారిలో ముద్దగోని రామ్మోహన్ గౌడ్, నిమ్మల రాములు గౌడ్, ఫౌండేషన్ అధ్యక్షులు నిమ్మల నరేందర్, ఉడుతల బాలకృష్ణ గౌడ్ ఉన్నారు.

# రాజేంద్రనగర్ లో రవాణా శాఖ అధికారుల దాడులు.



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):** రాజేంద్రనగర్ ఆరంఘర్ చౌరస్తా వద్ద ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి కేరళ,బెంగళూరు, తమిళనాడు, పాండిచ్చేరిలతో పాటు ఏపీకి వెళ్తున్న బస్సుల పత్రాలు,డ్రైవింగ్ లైసెన్సులు,ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు,బీమా పత్రాలు,పర్మిట్లను అధికారులు పరిశీలించారు. నిబంధనలు పాటించని కొన్ని బస్సులకు జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్టీఏ అధికారులు హెచ్చరించారు.

# ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా కోటి ప్రదీప్

**ప్రజావినికిడి, (శంషాబాద్):**



అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఏబీవీపీ తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా శంషాబాద్ కు చెందిన కోటి ప్రదీప్ ను నియమిస్తూ మంగళవారం ఏబీవీపీ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్.రావుల కృష్ణ ప్రకటించారు. ఈ మేరకు కోటి ప్రదీప్ మాట్లాడుతూ,తన పై నమ్మకంతో తన లాంటి సామాన్య కార్యకర్త కు శంషాబాద్ విభాగ్ లో అవకాశం ఇస్తూ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా అవకాశాం కల్పించిన రాష్ట్ర శాఖ కు ధన్యవాదములు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో విద్యార్థుల సమస్యల పై మరింత ఉద్రిక్తంగా పోరాటం కొనగిస్తానని విద్యార్థుల లో జాతీయ భావాలను పెంచటం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తామని తెలియజేశారు. కాగా కోటి ప్రదీప్ బాల్యం నుండే సంఘ్ స్వయక్ సేవక్ గా ఉంటూ ఏబీవీపీ కార్యకర్త గా విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్నారు.

# పాలమూరు ఎంపీ శ్రీమతి డీకే అరుణ ను మర్యాదపూర్వకంగా కలిసిన హాజిపల్లి సర్పంచ్,ఉప సర్పంచ్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మహబూబ్ నగర్ ఎంపీ అయినటువంటి శ్రీమతి డీకే అరుణ ను జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ ఇస్నాతి గంగాధర్ బృందం ఈ సందర్భంగా వారు గ్రామ అభివృద్ధి కొరకు నిధుల విషయమై కోరడం జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ, సీసీ రోడ్డు పనుల కొరకు నిధులు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి త్వరలోనే గ్రామానికి నిధులు విడుదలయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్ తో పాటు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాదులో కలపటాన్ని వ్యతిరేకిస్తూ

# కదం తొక్కిన గులాబీ శ్రేణులు...

**హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అనే నినాదాలతో నిరసన దీక్షతో దద్దరిల్లిన ఆరాంఘర్ చౌరస్తా...**

**చరిత్రను చెరపొద్దు రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాద్ కు మార్చొద్దు**

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి.. -నిరసన దీక్ష శిబిరాన్ని భగ్నం చేసిన పోలీసులు...**

**తల, తోక లేని విధంగా కాటేదాన్ ను మైలార్దెవపల్లి డివిజన్లుగా మార్చిరని ఆవేదన వ్యక్తం చేసిన ఎస్.వెంకటేష్..**







**ప్రజావినికిడి, (శంషాబాద్):**రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి ఆరాంఘర్ చౌరస్తా పిల్లర్ నెంబర్ 320 దగ్గర మైలార్దెవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాదులో కలపొద్దని ఎప్పటిలాగే సైబరాబాద్ లోని కొనసాగించాలని కోరుతూ జరిగిన నిరసన దీక్ష కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి నిరసన దీక్షలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి ఉద్వేగ భరితమైన ప్రసంగాన్ని జై తెలంగాణ నినాదంతో ప్రారంభించి వారి మాటల్లో...

ఈ చౌకబారు నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ సర్కిల్ అస్తిత్వం కోల్పోయే ప్రమాదంలో పడిందని, ప్రభుత్వముపై ధ్వజమెత్తారు. ఒంటెద్దు పొకడల నిర్ణయం సరైనది కాదని అభివృద్ధికి కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయానికి వెనుకకు తీసుకోవాలని లేదంటే మరో ఉద్యమ రూపం దాల్చుతామని హెచ్చరించారు. ఈ యొక్క నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు నిమ్మక నిరెత్తినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా నాలుగుసార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ప్రకాష్ గౌడ్ కు తెలియదా ఇంత కూడా అవగాహన లేకుండా ఇలాంటి నిర్ణయాలకు ఎట్లా మద్దతు పలుకుతాడని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మేము అభ్యర్థించినది ఏమనగా రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాదులో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలను సాగించాలని ప్రభుత్వ ఈ నిర్ణయం వెనక్కి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్,సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,పోరెడ్డి ధర్మారెడ్డి,జీవన్ దాస్,వనం శ్రీరామ్ రెడ్డి,నోముల రాము, అక్యం రాఘవేందర్ యాదవ్ యాదవ్,ఎడ్లకాడి సూర్యం,జె చిత్తారి, శ్రీమతి.కే.లక్ష్మ రాజ్, సరికొండ దుర్గేష్ రాజేష్ యాదవ్, ముక్రం ఖాన్,జహీర్ ఖాన్,నయీముద్దీన్, మైసి రెడ్డి వెంకటరమణ,గంజి రాజు,గుమ్మడి కుమార్,ఎర్లపల్లి ప్రవీణ్,శివారెడ్డి , ప్రసన్న,సరిత,పద్మ సుగుణ,కొంపల్లి జగదీష్,చిరంజీవి, బాలరాజ్,యాదవ్, నరేష్ యాదవ్, జనాపూర్ సునీల్,మహేష్ గోపాల్ నాయక్,అశోక్,నాగని సురేష్, మనోహర్,చంద్ర శేకర్, సుమన్,గౌతమ్, రాజు,సర్కిల్ నాయకులు ఉద్యమ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఎన్నికలు వచ్చినట్లు.. పండగ వాతావరణాన్ని తెచ్చినట్లు.. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా సందడి..మూడు రంగుల జెండా పట్టి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంట నేతలు, కార్యకర్తలు తండోపతండాలుగా కదలి రాగా పలు వార్డుల్లో ప్రగతి పనులు ప్రారంభమయ్యాయి. ఆయా పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. మొత్తం 40.50 కోట్ల రూపాయలు ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయగా ఈ సందర్భంగా గురువారం మొత్తం 11 కోట్ల రూపాయలతో పనులు ఆయా కాలనీలలో పనులు ప్రారంభించారు. ప్రభుత్వం టీడీఎస్ 18 కోట్లు,సిడిఎంఏ 3 కోట్లు,యూఐడీఎఫ్ నిధులు, మూడు కోట్లు సీఎం నిధులు, 75 లక్షలు టీయూ ఎఫ్ ఐ డి సి నిధులు ఉన్నాయి. ఆయా నిధులతో పట్టణంలోని తొమ్మిదవ వార్డులో రూ.3.04 కోట్లతో రెండు సిసి రోడ్లు, భగీరథ కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదేవిధంగా 26వ వార్డులో రూ.46.41 లక్షలతో సిసి రోడ్డు పనులను, అదేవిధంగా 25 లక్షలతో పార్కు పనులను ప్రారంభించారు. 19వ వార్డులో రూ.22.95 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించగా, 27 వార్డులో 69.70 లక్షలతో మరో సిసి రోడ్డును ప్రారంభించారు. ఇక 15వ వార్డులో చాలా కాలంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ భవనానికి ప్రత్యేకంగా 18 లక్షలు కేటాయించి నిర్మాణం పనులను మొదలుపెట్టారు. 12 వ వారర్ లోను రూ.25.76 లక్షలతో సిసి రోడ్డు పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో కాలనీలలో పండగ వాతావరణం నెలకొనడం విశేషం.

**సర్వాంగ సుందరంగా షాద్ నగర్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,వార్డుల వారీగా వివిధ అభివృద్ధి పనులు చిత్తశుద్ధితో చేపడుతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల పురపాలికలో పలు వార్డులు సమస్యల వలయంలో అల్లాడుతున్నాయని, నాసిరకం రహదారులు నిర్మించి కాలనీలలో ఇబ్బందులు సృష్టించారని వెల్లడించారు. పురపాలికలు అనుకున్న అభివృద్ధి సాధించడానికి అవసరమైన నిధులను క్రమమైన విధానంలో తీసుకొస్తున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రతివార్డుకు అవసరం మేరకు నిధులు తెచ్చి వార్డులను తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,మజు మున్సిపల్ చైర్మన్ విశ్వం,రఘునాయక్, జమ్రుద్ ఖాన్, ఇబ్రహీం,అగునూరు బస్వం,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. యువత వందలాదిగా బైక్ ర్యాలీ చేపట్టడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బైక్ పై ఆయా వార్డుల్లో ప్రయాణించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

### లారీ ఓనర్స్ అసోసియేషన్ వారినూతన సంవత్సర

# క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆటో నగర్ ఇసుక లారీ పార్కింగ్ వద్ద జరిగిన కొత్తపేట బిల్డింగ్ మెటీరియల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,ఇట్టి లారీ పార్కింగ్ వద్ద మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నము అని తెలిపారు. అలాగే ఉదయం పూట ట్రాఫిక్ పోలీసులు చాలన్ల పేరుతో ఫోటోలు తీయడం జరుగుతుందన్నారు. అలాగే దుమ్ముదూళి విపరీతంగా రావడం జరుగుతుంది అన్నారు. అలాగే




విపరీతంగా దోమలు ఉన్నాయని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,పోలీస్ అధికారులతో ఒక సమావేశం ఎర్పాటు చేయించి చలానా విధించకుండా చూస్తామని తెలిపారు. అలాగే మూత్రశాలలకు తన వంతు సహాయ సహకారం ఇస్తామని తెలిపారు. రోడ్డు మీద దుమ్ము,దూళి నివారణకు రోడ్లపై ట్యాంకర్ ద్వారా నీళ్లు కొట్టించే విధంగా చేస్తామన్నారు. అలాగే పక్కన ఉన్న చెరువులో దోమలు వ్యాపించకుండా మందులు చల్లడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,అధ్యక్షులు నర్రి వెంకన్న,ప్రధాన కార్యదర్శి కుండే సత్తయ్య,కోశాధికారి నర్రి అంజయ్య,ఉపాధ్యక్షులు లింగం,నత్తయ్య,కార్యనిర్వాహక కార్యదర్శులు యాదయ్య,మల్లేష్ సహాయ కార్యదర్శులు నర్సింహా,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## -ఎల్బీనగర్ ఏసీపీ. కృష్ణయ్య హెచ్చరిక..







**ప్రజావినికిడి,(నాగోల్):**
,గురువారం రోజు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవశీ 2026 సందర్భంగా గురువారం రోజు నాగోల్ ఇ రోడ్ నందు ాదీ నగర్ డివిజన్. ఏసీపీ. కృష్ణయ్య గారి అధర్వం లొ ర్యాలీ నిర్వహించడం జరిగింది హైదరాబాద్ నగరంలోని రోడ్లపై వాహనదారులు నిర్లక్ష్యంగా నడుచుకోవడం వల్ల రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు.విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగల్ ఇ రోడ్ నందు ట్రాఫిక్ నియంత్రణ, వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ,సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపి కృష్ణయ్య మాట్లాడుతూ,వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి పైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు.రోజు రోజు నగర రోడ్లపై వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. కానీ కొంతమంది వాహనదారులు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా దూసుకెళ్లడం వంటి చర్యలతో తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తున్నారు. ఇది అసహించదగ్గ విషయం అని అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్ర నేరమని, మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కూడా చట్టపరమైన శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇక సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపి బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు అడుగుతారు. వారు చెప్పిన మాటలు నమ్మి సమాచారం ఇవ్వకూడదు. అలాంటి మోసాలు ఆర్థిక దోపిడీలకు దారితీస్తాయని తెలిపారు.అదే విధంగా హైదరాబాద్ నగరంలో విచ్చలవిడిగా గంజాయి క్రమ విక్రయాలు జరుగుతున్నాయని, యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత గంజాయి బానిసలై తమ జీవితాలను చీకటిలోకి నెట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఏ ప్రదేశాలకు వెళ్తున్నారు అనే విషయాలను గమనించాలి" అని ఆయన సూచించారు.ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీ పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ కృష్ణయ్య హామీ ఇచ్చారు.రోడ్లపై నిబంధనలు పాటించండి. హెల్మెట్ ధరించండి.సిగ్నల్స్ వద్ద ఆగండి.మీరే కాదు,మీ కుటుంబం కూడా మీ కోసం ఎదురు చూస్తోంది. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చుఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

**మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు**

**ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్**

**ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ**

**సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత**

హైదరాబాద్,**జనవరి: 8 ప్రజావినికిడి,**రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర



పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు -నలుగురు ఇక్ఫయ్ విద్యార్థుల దుర్మరణం**






రంగారెడ్డి,**జనవరి: 8 ప్రజావినికిడి,**

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

## షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా

# బీసీ సేనను బలపరుస్తాం



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**
షాద్ నగర్ టౌన్‌లో బీసీ సేన మహిళా విభాగం విస్తరణ దిశగా ముందడుగు వేసింది. జాతీయ బీసీ సేన షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి ఆధ్వర్యంలో, బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆదేశాల మేరకు షాద్‌నగర్ టౌన్ మూడో వార్డు సిమ్లా నగర్ కాలనీలో బీసీ సేన మహిళా కమిటీని నియమించి నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కమిటీ ఎన్నికల్లో వార్డు అధ్యక్షురాలిగా కే. శారద, ఉపాధ్యక్షురాలిగా డి. కృష్ణవేణి,కార్యదర్శిగా పి.యాదమ్మ,ప్రధాన కార్యదర్శిగా ఎస్. బాలమణి,కోశాధికారిగా డి.లతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ నియోజకవర్గ బీసీ సేన ఇన్‌చార్జి జయ శ్రీకాంత్ హాజరై మాట్లాడారు.బీసీ సేన లక్ష్యాలు,ఉద్యమ ప్రస్థానం వివరించారు. ఇప్పటివరకు అన్ని మండలాల్లో బీసీ సేన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై షాద్‌నగర్ టౌన్‌లోని ప్రతి వార్డులో మహిళా కమిటీలను ఏర్పాటు చేసి, మహిళల్లో రాజకీయంగా,సామాజికంగా చైతన్యం తీసుకురావడమే బీసీ సేన లక్ష్యమని స్పష్టం చేశారు.మీకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని బీసీల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు.బీసీ సేన బలపరచడానికి తమ వంతుగా కృషి చేస్తామని నూతనంగా నియామకం పొందిన అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ టౌన్ కార్యదర్శి పద్మతో పాటు బీసీ సేన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే శంకర్ కు ధన్య వాదాలు తెలిపిన షాద్ నగర్ తెలంగాణ ఉద్యమ కారులు

**తెలంగాణ ఉద్యమ కారుల పై స్పందించిన షాద్ నగర్ ఎమ్మెల్యేను సన్మానిం చిన తెలంగాణ ఉద్యమ కారులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ ఉద్యమ కారులకు గవర్నమెంట్ తరఫున కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు సర్టిఫికెట్స్ మరియు ఇళ్ళ స్థలలు ఇవ్వాలి అని ఈమధ్య అసెంబ్లీలో మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ కి షాద్ నగర్ తెలంగాణ ఉద్యమ కారులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు,తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నేతలు ఎమ్మెస్ సత్తయ్య మేక గూడ ఎక్స్ సర్పంచ్ పాండు రంగ రెడ్డి,గాదె సుధాకర్,జాంగారి రవి,ఎల్లోజి,జాంగారి నర్సింహులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు మేకలవెంకటేష్ ముదిరాజ్, రావుఫ్,రవి కుమార్ గౌడ్,ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**ప్రజావినికిడి,(నందిగామ):**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కొందుర్గు మండలంలోని ముట్పూర్ గ్రామంలోని బొంతల రాజు,విజయ లక్ష్మి, శ్రీరంగ పూర్ గ్రామానికి చెందిన బుయ్యని పాండు యాదవ్,చిలుంబావి తండా కి చెందిన జరుపుల బద్రు లకు మంజూరైన చెక్కులను ముట్పూర్ గ్రామంలో స్థానిక మండల నాయకుల చేతుల మీదుగా అందింపజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మాజీ జడ్పిటిసి రామక్రిష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,ముట్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి,కాంటెస్టెడ్ సర్పంచ్ యాదయ్య,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,రేగాడి చిల్కమరి సర్పంచ్ శ్వేత శివారెడ్డి,టేకులపల్లి సర్పంచ్ శ్రీశైలం,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, నర్సుములు,నాయకులు గోపాల్,దర్గా రామచేంద్రయ్య,హరీశ్వర్ రెడ్డి, కుమార్,వేణు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ముట్పూర్ గ్రామంలో ఘనంగా మైసమ్మ పండుగ

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**ప్రజావినికిడి,(కొందుర్గు):**మైసమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామ ప్రజలకు అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండలం లోని ముట్ పూర్ గ్రామంలో జరుగుతున్న మైసమ్మ తల్లి పండుగకి స్థానిక మండల నాయకులతో కలిసి హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మాజీ జడ్పిటిసి రామక్రిష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,ముట్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి,కాంటెస్టెడ్ సర్పంచ్ యాదయ్య,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,రేగాడి చిల్కమరి సర్పంచ్ శ్వేత శివారెడ్డి,టేకులపల్లి సర్పంచ్ శ్రీశైలం,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, నర్సిములు,నాయకులు దర్గా రామచేంద్రయ్య,గోపాల్,అనంత రాములు, హరీశ్వర్ రెడ్డి, కుమార్,వేణు,ముట్ పూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

**జనవరి: 8 ప్రజావినికిడి,**
ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్దతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా



ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్దతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

## ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు -పాక్ రక్షనమంత్రి ఖవాజా ప్రగల్భాలు

ఇస్లామాబాద్,**జనవరి: 8 ప్రజావినికిడి,** ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు



అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026-2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్-17, జే-10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్-17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఒకవేళ జేఎఫ్-17ను 15 మిలియన్ డాలర్లు, జే-10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.

# రఘురామ నోటికి తాళం!

## రంగంలోకి దిగిన రాష్ట్రపతి కార్యాలయం?

**జనవరి 8 (గుడివాడ మెయిల్):**
ఏపీ డిప్యూటీ స్పీకర్, ఫైర్ బ్రాండ్ లీడర్ రఘురామరాజు నోటికి తాళం పడనుందా? అనే చర్చ మొదలైంది. డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉంటూ ఆయన రాజకీయ విమర్శలు చేయడం, టీవీ, యూట్యూబ్ డిబేట్లలో ప్రతిపక్ష నేతలను విమర్శించడాన్ని తప్పుపడుతూ జైభీం పార్టీ నేతలు రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును పరిశీలించిన రాష్ట్రపతి కార్యాలయం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతి దృష్టికి రఘురామ వ్యవహారం వెళ్లడం ఒక సంచలనమైతే, రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖరాయడం అంతకు మించి సంచలనంగా మారిందనే చర్చ జరుగుతోంది. చూశ్రీంశీ =ఝుస - అమరావతి ఇష్యూని మళ్ళీ కెలికిన జగన్ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు రాజ్యాంగ పదవిలో ఉంటూ టీవీ చర్చల్లో పాల్గొంటున్నారని జైభీమ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ కుమార్ రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ రాష్ట్రపతి కార్యాలయం సీఎస్ విజయానంద్ కు తాజాగా లేఖ రాసింది. దీంతో ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ తాము కోర్టులో పిటిషన్ కూడా వేయనున్నామని, ఆయన ఆ పదవికి తగరని ఫిర్యాదు చేయనున్నామని జైభీమ్ పార్టీ అధ్యక్షుడు జడ




శ్రవణ్ కుమార్ ప్రకటించారు. చూశ్రీంశీ =ఝుస - ఈడీతో ఢీ..డాక్యుమెంట్లు ఎత్తుకెళ్లిన మమత..బెంగాల్ లో రచ్చరచ్చ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ వంటి పదవుల్లో ఉన్న వారు రాజకీయ పార్టీల కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని జడ శ్రవణ్ కుమార్ చెబుతున్నారు. ఆ పదవులకు ఎన్నికైన సందర్భంగానే తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేయాల్సివుందని నిబంధనలు చెబుతున్నాయని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కానీ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ విపక్షంపై విమర్శలు, వ్యాఖ్యానాలు చేస్తున్నారని శ్రవణ్ కుమార్ తెలిపారు. తమ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి కార్యాలయం సూచించడాన్ని ఆయన స్వాగతించారు. చూశ్రీంశీ =ఝుస - వాపును చూసుకొని బలుపు.. భారత్ తో యుద్ధాన్ని క్యాష్ చేసుకుంటున్న పాకిస్తాన్ కాగా, ఏపీ రాజకీయాల్లో తాజా పరిణామం విస్తృత చర్చకు దారితీస్తోంది. గత ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామరాజు మంత్రి పదవిని ఆశించారు. అయితే ఆయన నోటికి భయపడే డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చారని, ఆ పదవి వల్ల ఆయన రాజకీయంగా విమర్శలు, ఇతర కార్యకలాపాలను నిరోధించవచ్చని కూటమి నేతలు భావించారని అంటున్నారు. అదే సమయంలో సభాధ్యక్ష స్థానంలో రఘురామను చూడటం విపక్ష నేత జగన్ రెడ్డికి ఇబ్బందిగా ఉంటుందని, ఇది రాజకీయంగా తమకు లాభిస్తుందని కూటమి నేతలు అంచనా వేసినట్లు చెబుతున్నారు. చూశ్రీంశీ =ఝుస - రక్షణ రంగానికి రెట్టింపు బడ్జెట్.. ట్రంప్ నిర్ణయంతో ఉలిక్కిపడ్డ ప్రపంచం.. అయితే, కూటమి నేతలు ఊహించింది ఒకటైతే, రఘురామరాజు వ్యవహారశైలి మరోలా ఉందని అంటున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ ఎంపీగా పనిచేసిన రఘురామరాజు స్వపక్షంలో విపక్ష పాత్ర పోషించి అప్పట్లో రాజకీయ సంచలనంగా మారారు. ఆయనపై గత ప్రభుత్వంలో రాజద్రోహం కేసు నమోదు చేయడం, ఆ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలపై రఘురామ ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్నారు. అదే సమయంలో తన రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ మీడియాలో ప్రత్యేక వ్యాఖ్యానాలు చేస్తున్నారని విపక్షం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అయితే ఈ విషయంలో వైసీపీ నేరుగా కల్పించుకోకుండా, తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న దళిత నేత, మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్ ద్వారా ఆయనకు చెందిన పార్టీ తరఫున ఫిర్యాదు చేయించడమే రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

## సంతాపం ప్రకటించిన జైరామ్ రమేశ్

పూనె,**జనవరి: 8 ప్రజావినికిడి,**
ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్



ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఃగా, ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.

---------------

# బిచ్చగాడి మృతి..4.5 లక్షల నగదు లభ్యం

## డబ్బాల్లో దాచుకున్న నగదు గుర్తించిన పోలీసులు

తిరువనంతపురం,**జనవరి: 8 ప్రజావినికిడి,**:కేరళలో ఓ బిచ్చగాడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే అతని వద్ద ఉన్న కంటేనర్‌లో సుమారు నాలుగున్న లక్షల నగదును సీజ్ చేశారు. అలప్పుజాలో ఈ ఘటన జరిగింది. వాస్తవానికి ఆ ప్రాంత ప్రజలకు ఆ యాచకుడు సుపరిచితం. రోజూ అతను ఆ ఏరియాలోనే అడుక్కుంటూ తిరుగుతుంటాడు. అయితే సోమవారం రాత్రి ఆ బిచ్చగాడు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో అతని పేరును అనిల్ కిశోర్‌గా నమోదు చేశారు. చికిత్స అనంతరం అతడు ఎవరికీ చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు. తన పేరు అనిల్ కిశోర్ అని ఆస్పత్రి అధికారులతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం ఆ యాచకుడి మృతదేహం ఓ దుకాణం ముందు ఉండటాన్ని మున్సిపల్ అధికారులు గుర్తించి పోస్టుమార్టం కోసం ఆ మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. యాచకుడి మృతదేహం సమీపంలో ఓ ప్లాస్టిక్ డబ్బా దొరికింది. తనిఖీ కోసం దాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పంపించారు. అది తెరిచి చూసిన అక్కడి అధికారులు ఒక్కసారిగా షాక్‌కి గురయ్యారు. దానినిండా డబ్బు ఉందని, అది రూ.4.5 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. స్థానిక పంచాయతీ సభ్యుడు ఫిలిప్ ఉమ్మన్ సమక్షంలో ఆ బిచ్చగాడి కంటేనర్‌ను ఓపెన్ చేశారు. దాంట్లో నగదును గుర్తించారు. ఆ మొత్తం విలువ సుమారు 4.5 లక్షలు ఉన్నట్లు తేల్చారు. సీజ్ చేసిన నగదులో రద్దు అయిన రెండు వేల రూపాయల నోట్లు ఉన్నాయి. ఇంకా విదేశీ కరెన్సీ కూడా ఉన్నది. ప్లాస్టిక్ టిన్నుల్లో నగదును స్టోర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తిండి కోసం కిశోర్ డబ్బులు యాచించేవాడు అని స్థానికులు చెప్పారు. కానీ అతని వద్ద అంత డబ్బు ఉన్న విషయం ఎవరికీ తెలియదన్నారు. అందరూ షాక్‌కు గురైనట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న డబ్బును కోర్టులో జమ చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

# గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

## వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం

అనంతపురం,**జనవరి: 8 ప్రజావినికిడి,**
రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. ఇంజిన్ నుంచి విడిపోయాయి. ఇంజిన్ దాదాపు 2 కిలోమీటర్ల దూరం



వరకు వెళ్లింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇంజన్‌ను ఆపేశారు. రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక లోపంపై విచారణ చేపట్టామని తెలిపారు. బోగీలను మళ్లీ అనుసంధానం చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# ఐసిసిపై బంగ్లాదేశ్ తీవ్ర ఆరోపణలు

బంగ్లాదేశ్ యువ, క్రీడా వ్యవహారాల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఒక ప్రశ్న లేవనెత్తారు, బహుశా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికీ బంగ్లాదేశ్ పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయిందని అన్నారు. ఐసిసి నుంచి వచ్చిన లేఖను ఉటంకిస్తూ, బంగ్లాదేశ్ తీసుకున్న తీవ్రమైన భద్రతా సమస్యల గురించి తెలుసుకోవడం లేదని ఆసిఫ్ నజ్రుల్ అన్నారు. అంతేకాకుండా, అవమానాన్ని సహించనని కూడా ఆయన అన్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను విడుదల చేసిన తర్వాత, భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. కొంతకాలం తర్వాత, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ జట్టు టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని కోరింది. ఆసిఫ్ నజ్రుల్ మాట్లాడుతూ, "ఈ రోజు మాకు అందిన ఐసిసి లేఖను చదివిన తర్వాత, భారతదేశంలో బంగ్లాదేశ్ క్రికెటర్లకు ఎదురవుతున్న భద్రత ఉండదని, దాన్ని వారు సరిగ్గా అర్థం చేసుకోలేదని మేము అర్థం చేసుకున్నాము. ఇది కేవలం భద్రతా సమస్య మాత్రమే కాదు, ఇక్కడ దేశానికి కూడా అవమానం జరుగుతుంది. అయినప్పటికీ, మేము దీనిని ప్రాథమికంగా భద్రతా సమస్యగా పరిగణిస్తున్నాము." ఆసిఫ్ నజ్రుల్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో క్రికెట్‌పై అపారమైన క్రేజ్ ఉందని, జట్టు కచ్చితంగా ప్రపంచ కప్ ఆడాలని కోరుకుంటుంది. ఆయన ఇంకా మాట్లాడుతూ, "మేము భారత్‌లో మతపరమైన ఘర్షణ పరిస్థితిని చర్చించకూడదనుకుంటున్నాము, కానీ మన క్రికెటర్ల భద్రత, బంగ్లాదేశ్ గౌరవం గురించి మాట్లాడేటప్పుడు, ఈ ప్రశ్న తలెత్తడం అనివార్యం." నజ్రుల్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ గురించి కూడా మాట్లాడారు. బీసిసిఐని లక్ష్యంగా చేసుకుని, "భారత క్రికెట్ బోర్డు స్వయంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈ ప్రత్యేక ఆటగాడికి భద్రత కల్పించలేమని, అతన్ని డ్రాప్ చేయమని చెప్పినప్పుడు, భారతదేశంలో ఆడటం మాకు సురక్షితం కాదని ఇది స్పష్టం చేస్తోంది."

# భారత్‌కు భారీ ఎదురుదెబ్బ

**• తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయం • నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం**



టీ20 వరల్డ్‌కప్ ముంగిట భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయమైంది. దీంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న తిలక్‌కు ఇటీవల పొట్ట కింది భాగంలో నొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించారు. డాక్టర్ల సూచన మేరకు అతడికి సర్జరీ చేయించారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది. ఈ సర్జరీ కారణంగా తిలక్ వర్మ నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీంతో ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన టీ20 సిరీస్‌కు అతడు దూరం కానున్నాడు. జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో జరగాల్సిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు తిలక్ ఎంపికైయ్యాడు. కానీ సర్జరీ కావడంతో ఈ సిరీస్‌కు తిలక్ అందుబాటులో ఉండడు. అతని స్థానంలో ఇంకో ప్లేయర్‌ను ప్రకటించాల్సి ఉంది. అయితే తిలక్ లాంటి హిట్టింగ్ బ్యాటర్ వరల్డ్‌కప్‌కు ముందు గాయపడడం భారత్‌కు పెద్ద దెబ్బ! వచ్చే నెల 07న టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అప్పటిలోగా అతడు పూర్తిగా కోలుకొని ఫిట్‌గా అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే తిలక్ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వరల్డ్‌కప్‌లో అతడు ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడాన్ని కచ్చితంగా చెప్పలేం! విజయ్ హాజారేలో హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో హైదరాబాద్ ఓడడంతో క్వాలిపెయర్స్‌కు అర్హత సాధించలేదు. రీసెంట్‌గా చండీగఢ్, బంగాల్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో హైదరాబాద్ విజయం సాధించింది. దీంతో ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడి, రెండింట నెగ్గింది. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ అద్భుతంగా పోరాడాడు. 150 పరుగుల ఛేదనలో 53 బంతుల్లో 69 పరుగులతో రాణించి టీమ్‌ఇండియాను గెలిపించాడు. పాకిస్థాన్‌పై ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో తిలక్ పోరాటం అందర్నీ ఆకట్టుకుంది. అతడి కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్ అనడంలో ఎలాంటి డౌట్ లేదు. కాగా, 2023లో తిలక్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటిదాకా 40 మ్యాచ్‌ల్లో 49 యావరేజ్‌తో 1182 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 143.98గా ఉంది.

టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ జట్టు : అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి

# మహిళల ప్రీమియర్ లీగ్ 2026కు రంగం సిద్ధం

**• నేటి నుంచే డబ్ల్యూపీఎల్ నాలుగవ సీజన్..**



మహిళల క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఆసియా కప్ విజయం తర్వాత భారత మహిళల జట్టు మీద అంచనాలు పెరగగా, ఈ లీగ్ ద్వారా మరింత మంది యువ క్రీడాకారిణులు వెలుగులోకి రానున్నారు. జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. వేదికలు: ఈసారి టోర్నీ రెండు ప్రధాన నగరాల్లో జరగనుంది. మొదటి 11 మ్యాచ్‌లు నవీ ముంబైలోని డి.వై.పాటిల్ స్టేడియంలో, మిగిలిన మ్యాచ్‌లు (ఎలిమినేటర్ మరియు ఫైనల్‌తో సహా) వడోదరలోని బి.సి.ఎ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు సీజన్లలో ఒకసారి విజేతగా నిలిచిన ఆర్‌సీబీ.. మరో టైటిల్‌పై కన్నేసింది. అరంగేట్ర సీజన్‌తో పాటు గత సీజన్‌లో ఆర్‌సీబీ పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ క్రమంలోనే నాలుగో సీజన్‌లో ఎలాగైనా టైటిల్ గెలవాలనే కసితో జట్టును ప్రక్షళన చేసిన ఆర్‌సీబీకి టోర్నీ ఆరంభానికి ముందే బిగ్ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ ఎల్లీస్ పెర్రీ గాయంతో ఈ సీజన్‌కు దూరమైంది. ఆమె స్థానాన్ని సాయలీ సత్ఘరే అనే భారత ఆల్‌రౌండర్‌తో ఆర్‌సీబీ భర్తీ చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్ టైటిల్‌పై గురిపెట్టగా ఆ జట్టుకు ఈసారి బెంగళూరు, గుజరాత్‌లనుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. ఆడిన మూడు సీజన్‌లలో రెండుసార్లు సునాయాసంగా టైటిల్ చేజిక్కించుకున్న ముంబయికి 2024లో తొలిసారి స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చెక్ పెట్టింది. దీంతో ఆ జట్టు తొలిసారి టైటిల్‌ను సాధించింది. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ సంగ్రామం జరగనుండగా.. టోర్నీలో మొత్తం 22మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈసారి నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడి యంలో మాత్రమే డబ్ల్యుపిఎల్ లీగ్ జరుగుతుంది.

# 4- 1 తేడాతో యాషెస్ ఆసీస్ కైవసం

**చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం**

**5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ పై విక్టరీ**



యాషెస్ చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 160 పరుగులు స్వల్ప ఛేదనలో ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యన్ని అందుకుంది. మార్నస్ లబుషేన్ (37), జేక్ వెదరాల్డ్ (34) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3, విల్ జాక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో దక్కించుకుంది. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరుతో ఐదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జాకబ్ బెతెల్ (154 పరుగులు) భారీ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హ్యారీ బ్రూక్ (42), బెన్ డకెట్ (42) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్‌స్టర్ చెరో 3, బొలాండ్ 2, నెసర్ 1 వికెట్ తీశాడు. దీంతో ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యన్ని ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (16) విన్నింగ్ షాట్ బాదాడు. కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. "మా జట్టు ప్రదర్శన అద్భుతం. అందరూ సమష్టిగా రాణించారు. ముఖ్యంగా స్టార్క్, హెడ్, క్యారీలు ఈ సిరీస్‌లో నిలిచిపోయే ప్రదర్శన చేశారు" అని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. ఇక "మేము ఇంతకంటే బాగా ఆడాల్సింది. కానీ ఆస్ట్రేలియా ఐదు టెస్టుల్లోనూ అద్భుతంగా ఆడింది" అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యర్థిని కొనియాడాడు. కాగా, ఈ సిరీస్‌లో పాట్ కమిన్స్ గైర్హాజరీలో స్మిత్ 4 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సిరీస్‌లో ఆసీస్ ప్లేయర్లు రికార్డులు సృష్టించారు. పేసర్ మిచెల్ స్టార్క్ ఈ సిరీస్‌లో 19.9 సగటుతో ఏకంగా 31 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌'గా ఎంపికైయ్యాడు. అటు బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ మూడు భారీ సెంచరీలతో రెచ్చిపోయాడు. సిరీస్‌లో ఏకంగా 629 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ కూడా 28 డిస్మిసల్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరి రోజు ఆటలో థర్డ్ అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. ఆసీస్ బ్యాటర్ జేక్ వెదరాల్డ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు బంతి బ్యాట్‌కు తాకినట్లు అనిపించింది. ఇంగ్లాండ్ అప్పీల్ చేయగా అంపైర్ నాటౌట్ ఇచ్చారు. డీఆర్ఎస్‌లో స్నికో మీటర్‌లో చిన్న కదలిక కనిపించింది. అయినా థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు షాక్ అయ్యారు. కెప్టెన్ స్టోక్స్ అంపైర్లతో వాగ్వాదానికి దిగినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌తో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగిసింది. అతడికి ఇదే చివరి టెస్టు కావడంతో మైదానంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు వచ్చిన ఖవాజాకు ఇంగ్లాండ్ ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చి గౌరవించారు. అభిమానులు చప్పట్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు చేసి ఔటయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తూ మైదానంలో రాసిన "థంక్యూ ఉజీ" సందేశం వద్ద మోకాళ్లపై కూర్చుని పిచ్‌ను ముద్దాడాడు. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు క్రికెట్ అభిమానులు పోటెత్తారు. ఐదు రోజుల్లో కలిపి మొత్తం 2,11,032 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. సిడ్నీ మైదానంలో అత్యధిక మంది హాజరైన టెస్టుగా ఈ మ్యాచ్ రికార్డు సృష్టించింది.

# సర్ఫరాజ్ ఖాన్ మెరుపులు వృథ..




విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో పెను సంచలనం నమోదైంది. దేశవాళీ క్రికెట్ రారాజుగా వెలుగొందుతున్న ముంబై జట్టుకు పంజాబ్ షాకిచ్చింది. గెలుపు ముంగిట బోల్తా పడ్డ ముంబై, కేవలం 1 పరుగు తేడాతో అనూహ్య ఓటమిని మూటగట్టుకుంది. శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నా కూడా..ఆఖరి నిమిషంలో పంజాబ్ బౌలర్లు చూపించిన తెగువకు ముంబై బ్యాటర్లు చేతులెత్తేశారు. జైపూర్‌లోని జైపురియా విద్యాలయ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబై బౌలర్ల ధాటికి పంజాబ్ బ్యాటర్లు తడబడ్డారు. రమణ్‌దీప్ సింగ్ (72), అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (57) మాత్రమే పోరాడటంతో పంజాబ్ 45.1 ఓవర్లలో 216 పరుగులకే ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో ముషీర్ ఖాన్ 3 వికెట్లతో రాణించగా, శివం దూబే, శశాంక్ అట్టార్డే తలా రెండు వికెట్లు తీశారు. 217 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబైకి శుభారంభం దక్కింది. ముషీర్ ఖాన్, అంగ్‌క్రిష్ రఘువంశీ మొదటి వికెట్‌కు 57 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్ కేవలం 20 బంతుల్లో 62 పరుగులు చేసి పంజాబ్‌ను భయపెట్టాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా 45 పరుగులతో రాణించడంతో ముంబై విజయం ఖాయమని అందరూ భావించారు. ఒక దశలో ముంబై 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. అంటే చేతిలో 6 వికెట్లు ఉన్నాయి.. చేయాల్సింది కేవలం 25 పరుగులు మాత్రమే! గెలుపు ముంగిట ఉన్న ముంబైకి పంజాబ్ బౌలర్లు నరకం చూపించారు. గుర్నూర్ బ్రార్, మయాంక్ మార్కండే నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడ్డారు. 191 పరుగుల వద్ద ఐదో వికెట్ పడగా, అక్కడి నుంచి ముంబై స్కోరు బోర్డు కదలడం కష్టమైంది. ముంబై మిగిలిన 6 వికెట్లను కేవలం 24 పరుగుల వ్యవధిలోనే కోల్పోయింది. ఆఖరి బ్యాటర్లు కనీసం ఒక్క పరుగు తీసి మ్యాచ్‌ను డ్రా చేయలేకపోయారు. దీంతో 215 పరుగుల వద్ద ముంబై ఆలౌట్ అయి, కేవలం ఒకే ఒక్క పరుగుతో ఓటమిని చవిచూసింది. పంజాబ్ విజయంలో గుర్నూర్ బ్రార్(4 వికెట్లు), మయాంక్ మార్కండే(4 వికెట్లు) కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ చేజారిపోతుందనుకున్న దశలో వీరు చూపించిన పోరాట పటిమ పంజాబ్‌కు అద్భుత విజయాన్ని అందించింది. హర్‌ప్రీత్ బ్రార్, హర్నూర్ సింగ్‌లు తలా ఒక వికెట్ తీసుకున్నారు. బలమైన ముంబై లైనప్‌ను ఇంత తక్కువ స్కోరు వద్ద కట్టడి చేయడం విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే ఒక గొప్ప మలుపుగా నిలిచిపోతుంది.



# 'టాక్సిక్' టీజర్‌లో స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా అదుర్స్!

'కేజీఎఫ్లు చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ రాకింగ్ స్టార్ యష్.. తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక ఇచ్చారు. దాదాపు నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆయన నటిస్తున్న పాన్-వరల్డ్ మూవీ 'టాక్సిక్ల టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'పెద్దల కోసం ఒక డార్క్ ఫెయిరీ టేల్ల అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్ ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. రాయ అనే పాత్రఅబశ్రీ-శ్రీలో పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, నోట్లో సిగార్‌తో యశ్ మునుపెన్నడూ చూడని క్రూరమైన, స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించారు. శ్మశానవాటిక నేపథ్యంలో కారుతో ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు, చేతిలో గన్‌తో ఆయన చేసే విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. టీజర్ చివర్లో యశ్ చెప్పే "డాడీ ఈజ్ హెూము అనే డైలాగ్ అభిమానులతో ఈలలు వేయించడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ఈ భారీ ప్రాజెక్టులో యష్ సరసన నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషీ, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 19న తెలుగు, కన్నడ, హిందీ, తమిళం, మలయాళంతో పాటు ఇంగ్లీష్ భాషల్లోనూ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# ఫిట్‌నెస్ అంటే సన్నగా అయిపోవడం కాదు

## : మహిళలకు బిపాషా బసు మెసేజ్



బాలీవుడ్ బ్యూటీ బిపాషా బసు నిన్న తన 47వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక విలువైన మెసేజ్ ఇచ్చారు. ఫిట్‌నెస్ అంటే కేవలం డైటింగ్ చేసి సన్నగా అయిపోవడం కాదని, శరీరం లోపలి నుంచి ఎంత బలంగా ఉందనేదే నిజమైన ఫిట్‌నెస్ అని ఆమె స్పష్టం చేశారు. మన దేశంలో జిమ్ కల్చర్ పెద్దగా లేని రోజుల్లోనే బిపాషా ఫంక్షనల్ ఫిట్‌నెస్ గురించి అందరికీ తెలిసేలా చేశారు. ముఖ్యంగా బరువులు ఎత్తడం (వెయిట్ ట్రెయినింగ్) కేవలం మగవారికి మాత్రమే కాదు, మహిళలకు కూడా చాలా అవసరమని ఆమె గట్టిగా చెబుతున్నారు.

చాలా మంది మహిళలు వెయిట్ ట్రెయినింగ్ చేస్తే మగవారిలా కండలు వచ్చేస్తాయని భయపడతారు. కానీ అది పూర్తి అపోహ అని నిపుణులు చెబుతున్నారు. ఆడవారిలో కండరాలు పెరగడానికి కారణమయ్యే హార్మోన్లు తక్కువగా ఉంటాయి కాబట్టి, బరువులు ఎత్తడం వల్ల శరీరం లావుగా మారదు. బదులుగా అనవసరమైన కొవ్వు కరిగి బాడీ మంచి షేప్‌లోకి వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనత, వెన్నునొప్పి, ఇంకా ఇతర సమస్యల నుంచి బయటపడాలంటే మహిళలకు వెయిట్ ట్రెయినింగ్ చాలా ముఖ్యం.

# అలాంటి ఇన్ సెక్యూర్ ఫీలింగ్స్ ఏం లేవు!


సాక్షి వైద్య

ఒకే హీరోతో ఇద్దరు భామలు నటిస్తోన్న క్రమంలో పోటీ సహజంగా కనిపిస్తుంది. ఎవరు బాగా నటించారు? ఎవరికి హీరోతో కాంబినేషన్ సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయి? ఎవరి పాత్ర ఎక్కువగా హైలైట్ అవుతుంది? ఏవరికి గుర్తింపు ఎక్కువగా వస్తుంది? అనే డిస్కషన్ సహజంగా జరుగుతుంది. త్రిష..అనుష్క సైతం ఈ విషయంలో పోటీ పడ్డవారే. తల అజిత్ హీరోగా నటించిన -ఎంతవాడుగానీ- సినిమాలో త్రిష, అనుష్క హీరోయిన్లగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ సమయంలో? ఆ భామలిద్దరి మధ్య నువ్వా? నేనా? అన్న రేంజ్ లో మాటల యుద్ధమే జరిగింది.అజిత్ తో కాంబినేషన్ సన్నివేశాల విషయంలో తలెత్తిన వివాదం ఇప్పటికీ కొనసాగుతుంది. తారసపడితే ఇద్దరు ఇప్పటికీ మాట్లాడుకోరు. ఓ స్టార్ హీరోతో ఇద్దరు పేరున్న భామలు సమాన పాత్రలు పోషిస్తే ఈ రకమైన వివాదాలు తెరపైకి వస్తుంటాయి. ఇంకొంత మంది ఇన్ సెక్యూర్ గానూ ఫీలవుతుంటారు. తాజాగా ఇదే ప్రశ్న సాక్షి వైద్య ముందుకెళ్లింది. యంగ్ హీరో శర్వానంద్ హీరోగా -నారీ నారీ నడుమ మురారీ- సినిమా లో సయుక్తామీనన్, సాక్షి వైద్య హీరోయిన్లగా నటిస్తున్నారు. ఈ క్రమంలో సాక్షి ముందు ఆ క్వశ్చన్ రెయిజ్ అయింది.దీనికి సాక్షి చక్కటి సమాధానం ఇచ్చింది. సినిమాలో తనతో పాటు మరో నాయిక ఉందనే అభద్రతా భావం గానీ, తెరపై ఎవరు ఎక్కువ సమయం కనిపిస్తారు? హీరో సరసన ఎవరి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది? ఇలాంటి భయా లేవి తనకు లేవంది. ఇలాంటి వాటిని ఎంత మాత్రం బుర్రలోకి రానివ్వనంది. సంయుక్తా మీనన్ సహా మిగతా నటీనటులతో కలిసి ఎంతో సరదాగా పని చేసానంది. -ఆ అనుభవాలు మాత్రమే గుర్తుంచుకుంటాను. సినిమాలో ఒకరు ఎక్కువ? మరొకరు తక్కువ? అన్న ఆలోచన ఇంత వరకూ ఎప్పుడూ రాలేదంది.అలా కూడా ఆలోచిస్తారా? అన్న ఆలోచన కూడా తనలో ఎప్పుడూ కలగలేదంది. తాను ఏ విషయాన్ని అయినా పాజిటివ్ గా తీసుకుంటానని..తలకెక్కించుకుని వాటి గురించి ఎక్కువగా ఆలోచించే అలవాటు చిన్న నాటి నుంచి లేదంది. అలాగే దర్శకులపై రకరకాల ఒత్తిళ్లు ఉంటాయి. కానీ ఈ సినిమా దర్శకుడు రామ్ అబ్బరాజ్ మాత్రం ఎప్పుడూ నవ్వుతూనే కనిపించేవారంది. దీంతో తమ పని కూడా ఎంతో సులభంగా పూర్తయిందని తెలిపింది.

# నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్ మూవీ

## ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ




మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

# మెగా 'హుక్ స్టెప్'తో పెరిగిన హైప్..

## కొత్త పాటతో దుమ్మురేపిన చిరంజీవి




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్‌ల అరుదైన కలయికలో వస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రం సంక్రాంతి రేసులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా విడుదలైన 'అల్టిమేట్ మెగా స్వాగ్ల హుక్ స్టెప్ సాంగ్ ఈ హైప్‌ను మరింత పెంచింది. ఈ పాటలో మెగాస్టార్ తనదైన స్టైల్, స్వాగ్‌తో అదరగొట్టడంతో సినిమాపై ఆసక్తి తారాస్థాయికి చేరింది.తాజాగా విడుదలైన ఈ పాటలో చిరంజీవి స్టైలిష్ లుక్, ప్రత్యేకమైన కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, ఆయన ప్రదర్శించిన ఎనర్జీకి అభిమానులు ఫిదా అవుతున్నారు. సింపుల్‌గా, ట్రెండీగా ఉన్న హుక్ స్టెప్‌కు థియేటర్లలో అదిరిపోయే రెస్పాన్స్ ఖాయమని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. బాబా సెహగల్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఒక నాస్టాల్జిక్ ఫీల్‌ను అందిస్తోందని సంగీత ప్రియులు ప్రశంసిస్తున్నారు.ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ దాదాపు 45 నిమిషాల నిడివి ఉన్న కీలక పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రతి సన్నివేశంలోనూ మెగా బాస్‌కు అదిరిపోయే ఎలివేషన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. s

# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613